# ఔదార్యం

చీకటిని చీలుస్తూ రైలు బరువుగా సాగిపోతూంది.

బైటంతా కాటుకలా చీకటి. దూరంగా మిలమిలా మెరిసే నక్షత్రాలు. మెత్తగా చిరుగాలి గిలిగింతలు పెడుతోంది.

సెకండు క్లాసు కంపార్టుమెంటులో కూర్చుని స్వర్ణలత ఏదో పుస్తకం చదువుతోంది. ఎదుటి మెత్త మీద ఆమె భర్త హాయిగా నిద్రపోతున్నాడు. ప్రయాణాల్లో తనకు త్వరగా నిద్ర పట్టదు. సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కాలాన్ని ఖర్చు చేయడం ఆమెకు యిష్టం. అతనికి ప్రయాణాల్లో, త్వరగా నిద్ర వచ్చేస్తుంది. ఆమెకు నిద్ర రాదు. అతను బ్రతిమాలుతాడు నిద్ర పొమ్మని. నిద్ర రావటం లేదంటే అతనికికోపం. "నిద్ర రానప్పుడు ఎలా నిద్ర పోవడం?" ఆమె జవాబు.

అతను ఎంత మంచివాడైనా ఒక్కొ సమయంలో అతనికి బోలెడేసి కోపం వస్తూ వుంటుంది. ముఖ్యంగా ఆమెను 'లత' అని పిలిచినప్పుడు తనకు 'స్వర్ణ' అని పిలిపించుకోవాలని సరదా. కావాలని — పొరపాటునైనా అలా పిలువడు. తన కిష్టమైన పేరుతో ఎందుకు పిలువకూడదని ఆమెకు కోపం. ప్రతిదానికి తన పంతం నెగ్గాలంటాడు. ఈ మగవాళ్ళకంతా స్వార్థమే. అతనికి నచ్చిన సినిమాకు మూడు, నాలుగు సార్లు ఆమె కిష్టం లేకపోయినాసరే రావాలి. రానంటే బ్రతిమలాడడాలు, కోపాలు వగైరా వస్తాయి.

తన్ను ప్రేమించే ఆడదానిపట్ల నిర్లక్ష్యంగా ఉండటమే మగవాడికి పగ తీర్చుకునే సాధనం.

అలా నిద్ర పోకపోతే సరదాగా కాసేపు కబుర్లు చెప్పరాదూ? అబ్బే! తన్ను చూసేటప్పటికి విసుగూ, నిద్రా వస్తాయి. ఇంక నిధిలేక ఏదో పుస్తకం తీసింది చదువుదామని. ఏమీ నడవటం లేదు. గాలికి ముంగురులు ముఖంమీద పడి కితకితలు పెడుతున్నాయి. ఆమె కట్టుకున్న క్రేప్ సిల్కు చీరె గాలికి గిల గిల కొట్టుకుంటోంది. ఆమె ఒకసారి బైటికి చూచింది. చిక్కని చీకటి. ఆగకుండా మెయిలు పరుగెడుతోంది చీకట్లో.

ఆమెకు నిద్ర రాదు.

అనుభూతులు... జ్ఞాపకాలు... ఆలోచనలు...

చాలాకాలం నాటివి.

* * *

స్వర్ణ, హేమ, సరోజ, కమల ఇద్దరుబి. ఏ. జూనియర్ విద్యార్థినుల్ని, కొద్ది మంది యింటర్ మీడియేట్ విద్యార్థులు తెలుగు లెక్చరర్‌గారి ఆధ్వర్యంతో ఎక్స్కర్షన్‌కు వెళుతున్నారు. అంతా యింటర్ క్లాసు కంపార్టుమెంటులో ఎక్కారు. తమ కంటే ముందే స్టూడెంటులాగే ఉన్నాడు—లాల్చీ పైజమా వేసుకున్న ఓ అబ్బాయి... అంటే సుమారు ఓ ఇరవై సంవత్సరాలుంటాయి. అందమైన ముఖం మీద పడే వుంగరాల జుట్టూ... ఎడమచేతి రెండు వేళ్లలోనూ ఖరీదైన సిగరెట్......కుడిచేతిలో ఏదో ఇంగ్లీషు నవల...శ్రద్ధగా చదువుతున్నాడు పరీక్షవిద్యార్థిలా.

ఇంతమంది అందమైన అమ్మాయిలు లోపలికి ఎక్కితే ఒకసారి లాంఛనప్రాయంగా చూసి మళ్ళీ నవల చదువుతున్నాడు తనకేమీ పట్టనట్టు.

స్వర్ణ చకిత అయింది. అతని ప్రవర్తన చూసి అదేమిటీ అలా బుక్ వరంలా ఆ వెధవ నవలే చదువుతాడేం? సరదాగా ఓసారి యిలా చూడరాదూ? ఏం అందంగాలేదూ తను?

పోనీ ఇంకా వున్నారుగా...అక్కడకీ తను పక్కగానే కూర్చుంట. అబ్బే! తనకేమీనచ్చలేదు ఈ వ్యవహారం. ఒకవేళ భయమేమో?... ఓరగా చూడవచ్చుగా ...తనకు ఓరగా దొంగ చూపులు చూచేవాళ్లంటే సరదా. ఈ కాలేజీ స్టూడెంట్సు ఒట్టి డెలిబరేట్‌గానూ, కంట్రీ పీపుల్ లాగాను చూస్తారు. అందుకే వాళ్లంటే తనకు అసహ్యం.

గాలికి కళ్లలో పడుతున్న ముంగురులు చేత్తో సర్దుతోంటే గాజులు గలగల మన్నాయి.

అతను నిద్రపోతోంటే ఓసారి లేచి "ఇంకా నిద్ర పోలేదూ?... పడుకో... ఆరోగ్యం పాడవుతుంది... నీకే...అందుకే నా కోసం..." అన్నాడు.

స్వర్ణ నవ్వి బైటికి చూసింది. అతను మళ్ళీ నిద్ర పోసాగాడు.

అందుకే తనకు కోపం... ఓసారి చూస్తే ఏం పోయింది. అందమైన అమ్మాయిలను చూస్తే జలసీ ఏమో! కాకపోతే తను అందంగా ఉన్నాడని గర్వం ఏమో!

స్వర్ణ ఉద్దేశ పూర్వకంగా ఒకసారి చెయ్యి గుంజింది. గాజులు గలగల మన్నాయి.

ఆ వుంగరాల జుట్టు అబ్బాయి ఆమెకేసి ఓమారు చూసి చిరునవ్వు ప్రసాదించి సిగరెట్ కిటికీ బైటికి గిరాటేసి మళ్లీ నవల్లో పడ్డాడు.

స్వర్ణకు వళ్లు మండింది.

"ఏం? కాసేపు కులాసాగా చూస్తే"

బాధ పడింది స్వర్ణ.

హేమ, సరోజ ఏదో హిందీ సినిమా గురించి మాటాడుకొంటున్నారు. కమల బి. ఏ. విద్యార్థినులతో ఎంగేజి అయింది. మగ విద్యార్థులు ఎక్స్కర్షన్ గురించి విన్నవి, తెలిసినవి కోస్తూ నవ్వుకొంటున్నారు. తెలుగు లెక్చరర్ రంగనాథంగారు ఏదో ఆలోచించుకొంటూఅప్పుడప్పుడు అందర్నీపరికిస్తున్నారు.తన్ను... ఈ స్టోన్‌హార్టు అబ్బాయి ఏడిపిస్తున్నాడు మౌనంగా.

'ఆ స్టోన్‌హార్టు అబ్బాయికి పెళ్లి అయివుంటుందా? ఉండదా?' అని ఆలోచిస్తోంది స్వర్ణ.

ఎటు నిర్ణయించడానికి ఆమెకు మనస్కరించలేదు. స్వర్ణ తనలోనే నవ్వుకొంది.

'అయితే యేం? అవకపోతే యేం? తనకెందుకూ' అని మనస్సు సరిపెట్టుకుంది.

ఆ అబ్బాయి మళ్ళీ ఇంకో సిగరెట్ అంటించాడు కథ రసవత్తరంగా ఉండేందుకు గాబోలు.

ఆ సిగరెట్ తాటాకు పొగకు తెలుగు లెక్చరర్‌గారు ఉక్కిరిబిక్కిరై కళ్లనీళ్ల పర్యంతమై గొల్లుగొల్లున దగ్గారు.

"సారీ మీకు బాధగా వున్నట్టుంది" అని అప్పుడే అగ్నిసంస్కారం చేసిన ఆ ఖరీదైన సిగరెట్ బైటికి పారేశాడు.

స్వర్ణ ఆశ్చర్యపోయింది. "ఈ స్టోన్‌హార్ట్ యింత మంచివాడేమిటా" అని.

తెలుగు లెక్చరర్‌గారు ఆ అబ్బాయిత్యాగానికి థాంక్సు చెప్పారు.

అతను నవ్వాడు.

చాలా అందంగా నవ్వాడు.

"ఎందాకా వెడుతున్నారు" అన్నారు లెక్చరర్ రంగనాథంగారు.

"దీని టెర్మినస్‌లో దిగిపోతాను" అన్నాడు వినయం ఉట్టిపడేలా.

స్వర్ణకు వళ్ళు మండింది. ఏం? సరిగ్గా చెప్ప కూడదూ అనుకొంది.

"అంటే...మద్రాసా?" అన్నారు రంగనాథంగారు.

ఔనన్నట్టు తలూపాడు.

స్వర్ణ చాలా బాధ పడింది అతని వైఖరి చూసి.



స్వర్ణలత ఏదో పుస్తకం చదువుతోంది

అటువంటి ప్రవర్తనకే హృదయం గాయ పడుతుంది.

"ఏదేనా పనా అక్కడ?" అన్నారు రంగనాథం.

ఔనన్నట్టు తలూపాడు నవ్వుతూ.

'ఎందుకలా నవ్వుతాడు? శుభ్రంగా మనసిచ్చి ఎందుకు మాట్లాడకూడదు ఆయన అలా ఆప్యాయంగా అడుగుతూంటే? సోషల్‌గా మూవ్ అవలేడేమో నలుగురితోనూ కలిసి' అనుకుంది స్వర్ణ.

"ఏం పని?" అడిగారు మాస్టారు.

తాను ప్రస్తుతం ఐ. ఏ. ఎస్. పరీక్షకు వెడుతూన్నట్టు, సెక్రటేరియట్‌లో పనిచేస్తున్నట్టు వివరంగా చెప్పాడు ఆ వుడ్ బి ఐ. ఏ. ఎస్. ఆఫీసర్ అబ్బాయి.

"అదీ సంగతి! అందుకే అలా బిగుసుక్కూర్చున్నాడు" ఈ సారి కొంచెం సానుభూతి చూపింది. అతని సెక్రటేరియట్‌లో ఉద్యోగాన్ని, అతని వుడ్ బీ హోదాను గ్రహించి.

అయినా అతని రిజర్వుడ్‌నెస్ ఆమెకు నచ్చలేదు.

ఎదుటి మనిషి సోషల్‌గా ఉండేటప్పుడు అతను కూడా సోషల్‌గా ఉండటానికి అతని అభ్యంతరం ఏమిటో ఆమెకు బోధపడలేదు.

అతన్ని ఎక్కడో చూసినట్టు అనిపించింది స్వర్ణకు. ఆమె తన 'జ్ఞాపకాల' డైరీని తిరగవేసింది.

దొరకలేదు.

అతనూ ఆమెను ఎక్కడ చూశావా అని తన పాత పరిచయాల్ని జ్ఞాపకం చేసుకుంటున్నాడు.

"ఎక్కడ చూశానబ్బా?... ఆ! ప్రకాశం సిస్టరేమో? పేరేమిటో అడిగితే ఏమనుకుంటుందో? తీరా అడిగేదాకా ఉండి ఆమె కాకపోతే షేమ్! అంతా స్టూడెంట్సు. మోసేస్తారు."

అస్తమానూ అలా చూస్తూంటాందే! క్వశ్చన్ మార్కులా ముఖం పెట్టి. ఆమెక్కూడా నేను జ్ఞాపకం వస్తున్నానేమో? ఆ అబ్బాయి ఆలోచనలు.

'అలా చూస్తా డేమిటి? నే ననుకుంటున్నట్టు మా అన్నయ్య ఫ్రెండ్ కాదుగదా?'

'అతని పేరేమిటో?'

'అడిగితే?'

'అమ్మో! లోకువయిపోను. అసలే బిగుసుక్కూర్చున్నాడు.'

'ఏదో అడిగేవాడిలా ముఖం పెడ్తాడేమిటి?'

'నేను' అతను ఎరుగున్నామె కానా? కాదా? అనేమో!' పోనీ...అతని సందేహం తీర్చేస్తే? నేను



మీ రనుకుంటున్న అమ్మాయి అవునో కాదో అనే కదా మీ రాలోచిస్తూంట అని"

ఇలా అడిగితే బాగానే ఉంటుంది అనుకుంది స్వర్ణ. పైగా ఖులాసాగా మంచి చెడ్డా మాట్లాడు కుంటూ కాలం గడపవచ్చు ననుకుంది. కాని వెంటనే మళ్ళీ భయం. తీరా అడిగేదాకా ఉండి—'నే నెవర్ని గురించి ఆలోచించటం లేదం'టే!

ఆమె మనస్సు గుబగుబలాడి పోయింది. అతను ఎవరైతే తన కెందుకు. అతన్ని గురించి ఆలో చించ కూడదని అనుకుంది.

కాని — ఆలోచనలకు కళ్ళే లేవు కదా!

'పోనీ మీ పేరు... అని అడిగితే' అనుకుంది స్వర్ణ.

ఏ 'షేమ్! ఇంతసేపట్నుంచి అతను రిజర్వుడ్ నెస్ మెయిన్‌టెయిన్ చేస్తూంటే తనే తేలిపోవాలా, అనుకుంది స్వర్ణ.

"మీ పేరేమిటన్నారు!" రంగనాథంగారు అడి గారు ఆ అబ్బాయిని.

"సారీ! ఏమీ అన్లేదే!" అన్నాడు! ఆ అబ్బాయి కొంకిగా.

స్వర్ణకు వళ్ళు మండింది. ఏం? అంతమాత్రం తెలీదూ పేరడగటం అదో ఎటికెట్ అని' అనుకుంది. స్వర్ణ.

"పోనీ ఇప్పుడు చెప్పటానికి ఏమైనా అభ్యంతరమా?" అన్నారు మాష్టారు.

"అబ్బే! అభ్యంతరం ఏమీలేదు. 'మధుసూధన్' అంటారు" అన్నాడు మధు మందహాసంతో.

'అయితే మధే అన్నమాట' స్వర్ణ ఆశ్చర్యంగా అనుకుంది.

"అయితే — ఇంగ్లీషు పత్రికల్లోనూ వాటిల్లోనూ వ్యాసాలూ, కథలూ రాస్తూంటారు మీరేకదూ!' అన్నారు లెక్చరర్ పెద్ద డిటెక్టివ్ చేసినట్టుగా.

అతను నవ్వి "నా పెన్ నేమ్ మీ కెలా తెలుసు" అన్నాడు.

మా కాలేజీలో చాలాసార్లు విన్నాను—మీరే ఆ పెన్ నేమ్‌తో రాస్తూ ఉంటారని, మా కాలేజీ ఓల్డు స్టూడెంటనీను" అన్నారు రంగనాథంగారు ఇంట రెస్టు పే చేస్తూ.


ఆకర్షణీయమైన పలు రకముల 1956 సం|| క్యాలెండర్లకు ఆర్డర్లు సంపాదించుటకు ఏజంట్లు కావలయును — నిబంధనలకు నేడే వ్రాయండి—

EMPIRE CALENDAR MFG. CO.,
Post Box No. 6734 (H),
CALCUTTA-1.


'మొత్తంమీద 'స్మైల్‌గాడే' అనుకుంది స్వర్ణ.

"మీరు ప్రకాశాన్ని ఏరుగుదురా" అంది స్వర్ణ ఆ అబ్బాయి నుద్దేశించి.

"ఏ ప్రకాశం?" అన్నాడు మధు మర్మంగా.

'చాలా టెంపరే! ఛా. ఇటువంటివానితో మాట్లాడ కూడదనుకుంది స్వర్ణ. అది పెర్వర్షనో, లేక ఆమెను ఏడిపించడమో ఆమె కర్థం కాలేదు.

ఆమె ముఖం కోపంతో ఎర్ర గులాబీలా అయింది.

కిటికీలోంచి బైటికి చూస్తూ మధును ఎలా దెబ్బ తీద్దామా అని ఆలోచిస్తోంది. వెన్నెల్లో చెట్లు, టెలి గ్రాఫ్ స్తంభాలూ రైలు గట్టు వెంబడీ పరుగెడు తున్నాయి.

బైట చంద్రుడు, లోపల మధు చిలిపిగా నవ్వు తున్నారు.

"మీరు... స్వర్ణలతా దేవి కదూ?" అన్నాడు మధు మందహాసంతో.

స్వర్ణకు ఈ సారి అర్థమయింది మధు తన్ను ఏడిపిస్తున్నట్టు.

ఆమె కళ్ళలోంచి కోపం తొంగిచూసి లాడుతోంది.

"దేవో, దెయ్యమో మీ కనవసరం' అంది. వెంటనే సమాధానం చెప్పకపోతే మరీ లోకువ అయిపోతానని భయపడి.

ఆమె పరుగెత్తే చెట్ల వంక, స్తంభాల వంక చూస్తోంది. ఆమెకు ఉడుకుమోత్తనం ఎక్కుతోంది. తన్ను ఇలా ఎవరూ ఏ డి పిం చ లే దు. కాలేజీ స్టూడెంట్సు సహితం తన చిరునవ్వు కోసం ఎరుపు ఫోజులతోటి, వినయ విన్రమభావాలతోటి తన ఫేవర్ కోసం తపస్సు చేస్తూంటారు. తను వాళ్ళను గుర్తిం చక తృణీకరిస్తూండటం, వాళ్ళు నిరాశ పడుత తెచ్చి పెట్టుకున్న ద్విగుణీకృతోత్సాహంతో స్పోర్టివ్‌గా ఉంటూ ఉండడం జరుగుతూంది. కాని ఇవన్నీ ఇతని దగ్గర తారుమారవుతూంటే ఆమెకు భయం పట్టుకుంది తనలో ఏదైనా లోపముందేమో నని. వద్దు అనుకున్నకొద్దీ అతనిపై ఆకర్షణ ఎక్కువవు తోంది. అందువల తెలియని బాధ, ఇబ్బందులతో ఆమె బాధ పడుతోంది.

"కోపం దేనికి స్వర్ణా! మంచివాళ్ళని తీయగా బాధ పెట్టడం నా హాబీ" అన్నాడు మధు చిలిపిగా.

స్వర్ణ జవాబు చెప్పలేదు.

కనీసం చిరునవ్వును కూడా ప్రకటించలేదు.

రంగనాథంగారు అతని విచిత్ర ప్రవృత్తిని నిశి తంగా పరీక్షిస్తున్నారు. దాని అంతర్యమేమిటో ఆయనకు అంతు చిక్కలేదు. అయినా ఆయనకు ఒక గాఢమైన నమ్మకం 'మంచివాళ్ళు మనస్సుతోటే చెలగాటమాడుతారని.'

ఆయన ఇద్దరిని ఒకసారి వీక్షించారు.

మధు నిష్కళంకంగా నవ్వుతున్నాడు. అస్తమిస్తున్న అరుణబింబంలా ఉంది స్వర్ణ చిరుకోపంతో.

"నువ్వు కోపంలో కూడా చాలా అందంగా ఉంటావు స్వర్ణా" అన్నాడు మధు.

స్వర్ణ సిగ్గుతో నవ్వింది.

ఆ నవ్వు దూరానికి వినిపించే సెలయేటి శబ్దంలా ఉంది.

ఉదయంగా బుగ్గలు సొట్టలు పడ్డాయి. సిగ్గు వల్ల బుగ్గలు గులాబీల్లా ఎర్రబడ్డాయి.

'ఇటువంటి యువతీ యువకుల దాంపత్యం ఏ విధంగా ఉంటుందా' అని సంతృప్తంగా ఆలోచిస్తున్నారు రంగనాథంగారు.

రైలు వెన్నెట్లో వేగంగా పరుగెత్తుతోంది తన గమ్యాన్ని చేరేందుకు.

* * *

చల్లగాలికి స్వర్ణ కట్టుకున్న క్రేపుసిల్కు చీర రెపరెప కొట్టుకుంటూ అతని మందహాసవదనాని మూసుకుంచి తేలిపోతూంది. అతని ఉంగరాల జుట్టు గాలికి అతని ఫాలంమీద లీలగా ఆడుకుంటూంది.

అతను నిద్దర్లో నవ్వుతున్నాడు.

ఆ నవ్వు పసిపాప నవ్వులా నిష్కళంకంగా ఉంది.

ఆ నవ్వుకోసమే తన జీవితాన్ని అతనికి అంకితం చేసింది.

అతనిమీది కోపాలన్నీ ఆ నవ్వుకు కరిగిపోతాయి.

మెల్లిమెల్లిగా వచ్చే నిదురను చల్లగాలి ఉక్కిరి గంతలు పెడుతూ ఆహ్వానించింది.

ఆమె కోపతాపాలు అన్నీ కరిగిపోయి పున్నమినాటి వెన్నెలలా ఉంది ఆమె మనస్సు.

కెమెడియన్ ఇంజన్ సర్వేశ్వరానికి ఆమె భర్త నేల్తున్నాడు.

ఎదుటి బెర్తుమీద 'స్వర్ణ' నిశ్చలంగా, నిర్మలంగా, నిష్కళంకంగా నిద్రపోతూంది.

గాలికి ఎగిరే ముంగురులు ఆమె అందమైన ముఖానికి మెరుగు పెడుతున్నాయి.

'చాలా అందంగా ఉంటుంది లత' అనుకున్నాడు.

ఎప్పుడూ ఆమె ఇంత అందంగా కనపడ్లేదు అతనికి.

నీటిపై ప్రతిఫలించే చందమామలా ఉంది లైట్ల కాంతిలో మెరిసే ఆమె ముఖం.

ఆమె నిద్దర్లో నవ్వుతోంది.

ఆ నవ్వు ఆమెలో పెరిగే పసిపాప నవ్వులా ఉంది అమాయకంగా.

ప్రక్కనే ఉన్నవాళ్ళు ఎవరో ముందు స్టేషన్‌లో దిగే యత్నంలో ఉన్నారు.

ఆ సమయంలో అతనికి రైల్వే పనివారిమీద బోలెడు కోపం వచ్చింది. ఇద్దరికన్నా ఎక్కువమందిని ఒకే కంపార్టుమెంటులోకి అలవ్ చేస్తున్నందుకు. తనకే ఆ అవకాశం ఉంటే... పీలయినంతగా ఆలో చించాడు రైల్వే రూల్సు మార్చేందుకు.

స్వర్ణలత నిద్దర్లో "మ...ధూ" అంది తేలిగ్గా.

"ఎప్పుడూ తన నామస్మరణే...నిద్దర్లోకూడా!" నవ్వుకున్నాడు అతను.

"చల్లని పిల్లగాలులు మేను సోకగా..." మధుకు నిద్ర వచ్చింది.

వాళ్ళిద్దర్నీ ఏ మధుర స్వప్నసీమల్లోకో ఆ రైలు తీసుకు పోతోంది. ★